# ధర్మశాస్త్రపు విధులు

## The Requirments of the Law

పాఠ్యోద్దేశం: ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రపు విధులను గైకొనుటకు క్రైస్తవులు ఆ ధర్మశాస్త్రము నుండి విడిపించబడ్డారని తెలియచేయుట.

లేఖనం : మత్తయి 5:17-20.

### పాఠం

యేసుక్రీస్తు ధర్మశాస్త్రమునైనను ప్రవక్తలనైనను కొట్టివేయటం తన ఉద్దేశం కాదని యూదా శ్రోతలకు తిరిగి అభయమివ్వటం అవసరమని ఆయన భావించే వరకు యేసు ఎక్కువ మాట్లాడలేదు. వారికి తిరిగి అభయమివ్వటం అవసరమని ఆయన ఎందుకు భావించాడు? ఆయన బోధలకు ధర్మశాస్త్రోపదేశకుల బోధలకు చాలా వ్యత్యాసం ఉంది (మత్తయి 7:29). పది ఆజ్ఞల క్రింద బ్రతికిన వ్యక్తికి అతడు లేదా ఆమె లోకానికి "వెలుగు మరియు ఉప్పు" అని నీవు చెప్పవు. అయిననూ, ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండటం అనేది యేసుక్రీస్తు యొక్క శిష్యునిగా పనిచేయడమై వుంది. వారు ధర్మశాస్త్రాన్ని పాటించాలని యేసు చెప్పలేదు. అయితే ఆయన **నెరవేర్చటం మరియు పూర్తిచేయటం** అనే పదాలను ఉపయోగించాడు.

రోమా 8:4 లో వాడబడిన మరొక వాక్య భాగాన్ని పరిశీలన చేద్దాం. "ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చ బడవలెనని" పౌలు చెప్పాడు. ప్రవక్తల ప్రవచనాలు నెరవేర్చబడాల్సియున్నవి. అలాగే ప్రవక్తల ప్రవచనాలు యూదులలో కూడా నెరవేర్చబడాల్సియున్నవి (లూకా 24:44). చాలా ప్రవచనాలు నెరవేర్చబడ్డాయి. వ్యక్తిగతంగా క్రైస్తవుల చేత మొదటి శతాబ్దం నుండి ప్రతి తరంలో ధర్మశాస్త్రపు నీతి నెరవేర్చబడుతూ ఉన్నది.

మనలో ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చేవారు "పరలోక రాజ్యములో గొప్పవారని" పిలువబడతారు. ధర్మశాస్త్రపు విధులు ఏమిటి? తర్వాత పాఠాలలో ఈ ప్రశ్నకు యేసు ఇచ్చిన జవాబులను మనం వివరంగా అభ్యసిద్దాం. కొంచెంగా చెప్పాలంటే, దేవుడ్ని సర్వశక్తిమంతుడైన సృష్టికర్తవలె ప్రేమించి ఘనపరిచి మన తోటి మనుష్యులతో సమాధానాన్ని ప్రేమను కలిగియుండటం ప్రధానమైన విధులు. "ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని" యేసు చెప్పాడు. మత్తయి 22:40. యేసు ఉద్దేశమేమిటో పరిశుద్ధాత్మ ప్రేరేపణ చేత అపొస్తలుడైన పౌలు వివరించాడు (1 కొరింథీ. 2:12,13).

> *ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండ వద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు. ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు అనునవియు, మరి ఏ ఆజ్ఞయైన ఉన్నయెడల అదియు నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నవి. ప్రేమ పొరుగువానికి కీడు చేయదు గనుక ప్రేమ కలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.*
>
> *రోమా 13:8-10.*

మత్తయి సువార్తలో మన వాక్య భాగం తర్వాత ఉన్న మిగిలిన భాగంలో, యేసు బోధించిన వైఖరులను మనలో వృద్ధిపరచుకునేవారు ధర్మశాస్త్రాన్ని ఎలా నెరవేరుస్తారో చూపించటానికి యేసు జీవ నియమపు సూత్రాలను బోధించాడు. 21వ వచనం మొదలుకొని, కోపం నుండి క్షమాపణకు మారే వైఖరి హత్య విషయమై ధర్మశాస్త్రపు విధిని ఎలా నెరవేరుస్తుందో యేసు చూపిస్తున్నాడు. ఈ అధ్యాయం యొక్క మిగిలిన భాగంలో దానికి సంబంధించిన విషయాలతో మరికొన్ని ధర్మశాస్త్రపు సంగతులు చెప్పబడ్డాయి. అవి వ్యభిచారం, పరిత్యజించటం, సత్యము, గర్వము మరియు ప్రేమ అనే వాటిని గూర్చి చెప్పబడ్డాయి.

మనం ధర్మశాస్త్రాన్ని నెరవేర్చగలుగునట్లుగా సిలువ నొద్ద యేసు మనల్ని మోషే ధర్మశాస్త్రం నుండి ఎలా విడిపించాడో సంఘాలకు పౌలు వ్రాసిన పత్రికలలో మరింత దేవుని వాక్య అభ్యాసం బయలుపరుస్తుంది. రోమా 5వ అధ్యాయం 20వ వచనాన్ని చదవటాన్ని బట్టి, లోక రాజ్యంలో ఆదామునందున్న ప్రజల యొక్క సమస్యలలో ధర్మశాస్త్రము ఒక సమస్యయైయుండెనని మనం తెలుసుకుంటాం. పాపము, మరణము మరియు దేవుని ఉగ్రత అనేవి ఇతర సమస్యలై వున్నవి (రోమా 5:12-21).

"అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను" అని పౌలు వివరించాడు. లోకంలో ఉన్న "ఆదామునందు" పరిపక్వతగల ప్రజలు పాపం చేత మృతి చెందిన వారైయున్నారు కాని వారు తమ స్థితిని పూర్తిగా గుర్తించలేదు (రోమా 3:19; 5:20). ఒక వ్యక్తి కలిగియుండగలిగే నీచమైన సమస్య ఏమిటంటే వారు కలిగియున్న దానిని వారు గుర్తించకపోవడమే. ధర్మశాస్త్రము ప్రజలను ఎరిగియున్న వారుగా చేసింది. మరలా పౌలు చెప్పిందేమిటంటే:

> *ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును. ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పనియెడల దురాశయను ఎట్టిదో నాకు తెలియకపోవును.*
>
> *అయితే పాపము ఆజ్ఞను హేతువుచేసుకొని సకలవిధమైన దురాశలను నా యందు పుట్టించెను. ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము మృతము.* *రోమా 7:7,8.*

రోమా 7:1-3 ప్రకారం, వివాహ చట్టము నుండి ఒక వ్యక్తిని మరణం మాత్రమే విడిపిస్తుంది. దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రం నుండి క్రైస్తవులను మరణం ఎలా విడిపిస్తుందో చూపించటానికి ఈ ఉదాహరణను గ్రంథకర్త వాడుతున్నాడు. యేసు మన కోసం చనిపోయాడు. క్రైస్తవులు

బాప్తిస్మమందు యేసుతో చనిపోయారు. ఆ సమయాన లోకంలో ఆదామునందు ఏలుచున్న శక్తుల వలె ఉన్న సమస్యలన్నిటి నుండి మనం విడిపించబడ్డాం. ధర్మశాస్త్రం ఆ సమస్యలలో ఒక సమస్యయై యుండెను (రోమా 7:4).

ఒక ప్రశ్న: ధర్మశాస్త్రము ఎందుకు? "అతిక్రమముల వలన అది చేర్చబడెను" అనే జవాబును గలతీ పత్రిక మూడో అధ్యాయం పంతొమ్మిదవ వచనంలో పౌలు చెప్తున్నాడు. దేవుడు అప్పటికే అబ్రాహాముతో చేసిన నిబంధనకు ధర్మశాస్త్రము చేర్చబడి యుంది; అయిననూ, అతనికున్న వాగ్దానాలను అది విఫలం చేయలేదు (రోమా 4:14-18; గలతీ. 3:9-18). ఈ అభ్యాసం చాలా కోణాలలో వెళ్ళగలదు; అయినా, మోషే ధర్మశాస్త్రపు విధిని నెరవేర్చే స్థితిలో క్రైస్తవులు ఎలా ఉన్నారో అనేదే ఈ పాఠంలో మనకున్న ఆసక్తి.

> *కాబట్టి మనము విశ్వాసమూలమన నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను. గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము. యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు.* *గలతీ. 3:24-26.*

> *ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీనస్థితి గలవారము కాక ఆత్మానుసారమైన నవీన స్థితి గలవారమై సేవ చేయుచున్నాము.* *రోమా 7:6.*

ఇప్పుడు మనలో తిరిగి జన్మించినవారు "క్రీస్తునందు" దేవుని విషయమై సజీవులు. మనరాజైన యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనలను పరిపాలిస్తున్నాడు. మనం దేవుని కుమారులమైయున్నాం. మనం దేవుని రాజ్య పౌరులం. మనం క్రీస్తు సంఘం, అంటే మనం "బయటికి పిలువబడినవారము." యేసుక్రీస్తు సువార్త మనల్ని అంధకార సంబంధమైన లోకంలో నుండి బయటకు పిలిచి "తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను." కొలొస్స. 1:13.

క్రీస్తునందు మనకు ధర్మశాస్త్రం నుండి విడుదల ఉంది, కాబట్టి మనం ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చగలం. ధర్మశాస్త్రం క్రింద జీవించినవారు ధర్మ శాస్త్రాన్ని నెరవేర్చలేకపోయినప్పుడు, ధర్మశాస్త్రాన్ని మనం నెరవేర్చటానికి ఎందుకు ఆశింపబడాలి? క్రీస్తు యేసునందు దేవుని ఆత్మీయ ఆశీర్వాదములన్నిటిని మనం కలిగియున్నాం. ఒక ఆశీర్వాదమేమిటంటే యేసురక్తం చేత మన మనస్సాక్షిని పవిత్రపరచుకోవడమే; కాబట్టి, దేవుడు తన స్వంత పరిశుద్ధాత్మ సహవాసాన్ని మనకిచ్చాడు. మనం విశ్వాసం చేత జీవించినప్పుడు మనం దేవుని నీతిని బహుమానం వలె కలిగియుంటాం. మనం యేసును మన రాజుగా, బోధకునిగా, యాజకునిగా, సహోదరునిగా, పాపపు బలిగా మరియు మన స్వభావం యొక్క పునరుత్థానపు నిరీక్షణగా కలిగియున్నాం. చివరిగాను మరియు అత్యంత ప్రాముఖ్యంగాను గ్రహించాల్సింది ఏమిటంటే క్రొత్త నిబంధన నియమము పాపాన్ని ఆరోపించదు (రోమా 5:13). యేసుక్రీస్తు యాజకత్వము మెల్కీసెదెకు యాజకత్వపు క్రమం వలె ఉండెను మరియు ఈ క్రొత్త నిబంధన నియమము కూడా అదే విధంగా ఉండెను (హెబ్రీ. 6:20; 7:12).

ఈ వాతావరణంలో, మనం ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని మరియు బలమైన గుణాన్ని అభివృద్ధి పరచుకోగలం. మోషే ధర్మశాస్త్రం వంటి ధర్మశాస్త్రం నుండి విడుదల అనేది అతి ప్రాముఖ్యమైన ఆశీర్వాదము. మోషే ధర్మశాస్త్రపు విధులను క్రైస్తవులు ఎందుకు నెరవేరుస్తారో అర్థం చేసుకొనుట అవసరమైయున్నది. పాత నిబంధన నియమము యొక్క స్వభావం మరియు క్రొత్త నిబంధన నియమము యొక్క స్వభావం మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గ్రహించడమే. మన తర్వాత నాలుగు పాఠాల వాక్య భాగంలో ఉన్న ఈ వ్యత్యాసాన్ని గ్రహించటానికి యేసు మనకు సహాయం చేస్తాడు. మన వైఖరులను మార్చుకోవటం చేత మోషే ద్వారా ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రాన్ని క్రైస్తవులు ఎలా నెరవేరుస్తారో ఆయన చూపిస్తాడు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ధర్మశాస్త్రమునైనను మరియు ప్రవక్తలనైనను కొట్టివేయుటకు యేసు రాలేదని తన యూదా శ్రోతలు సరిగా గ్రహించేలా యేసు ఎందుకు కోరాడు?
2. మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం ఏమిటి?
3. లోకంలో "ఆదామునందు" పరిపక్వత గల మానవునికి ధర్మశాస్త్రం ఒక సమస్యగా ఎందుకు ఉండెను?
4. మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము నుండి క్రైస్తవులు ఎలా విడిపించబడ్డారు?
5. క్రైస్తవులు ఆనందించే ఆశీర్వాదాలలో కొన్నిటిని పేర్కొనండి, వాటిని బట్టి మనం ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చగలం.
6. ధర్మశాస్త్రపు విధులలో కొన్ని ఏమిటి?
7. ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారు దానిని నెరవేర్చలేకపోయినప్పుడు "క్రీస్తునందు" మనం ధర్మశాస్త్రాన్ని నెరవేర్చటానికి ఎందుకు ఆశింపబడాలి?
8. మోషే ధర్మశాస్త్రము నుండి ఒక యూదుడు ఎలా విడిపించబడతాడు?